ఉపాధి పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 22 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో పని కావాల్సిన ప్రతీ కూలీకి పనులు కల్పించి ఉపాధిహామీ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున చేపడుతున్న ఉపాధిహామీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పనులు కావాల్సిన ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు. ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు వారం రోజులు వేగవంతంగా పనులు పూర్తి చేసేందుకు, ఈ ఆర్థిక సంవత్సరంలో ముగింపు ఉన్నందున పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వ్యవసాయ భూముల్లో ఫాంపాండ్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. బోర్ ద్వారా వ్యవసాయం చేసే ప్రతీ రైతు సాగు భూమిలో కచ్చితంగా నీటి గుంటల నిర్మాణం చేపట్టాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు.

శ్రీరామ నవమికి 'స్వచ్ఛంద'ంగా సహకరించాలి

– ఆర్డీవో దామోదర్‌రావు

మాట్లాడుతున్న ఆర్డీవో దామోదర్‌రావు

భద్రాచలం, మార్చి 22: భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరిగే శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణలో అధికారులకు, భక్తులకు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు కోరారు. ఆయన శనివారం సబ్ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అధికారులతో, స్వచ్ఛంద సంస్థల బాధ్యులతో సమావేశమయ్యారు. భక్తులకు వసతి, సదుపాయాలపై మాట్లాడారు. ఎండలు ముదురుతున్నందున భక్తులకు ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన నీరు, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని చెప్పారు. వీరికి స్వచ్ఛంద సంస్థల బాధ్యులు సహకరించాలని కోరారు. వీరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు శ్రీనివాస్, విజయలక్ష్మి, దామోదరరావు, రాజారెడ్డి పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల్లో అక్రమాలు

ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

బూర్గంపహాడ్, మార్చి 22: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో శనివారం 17వ విడత ఉపాధి హామీ పథకంసామాజిక తనిఖీ ప్రజా వేదికను అధికారులు నిర్వహించారు. ఉపాధి పనుల్లో గుర్తించిన అక్రమాలను బయటపెట్టారు. కొన్ని పంచాయతీల్లో గ్రామసభ తీర్మానాలు లేకుండానే పనులు చేసినట్లు నిర్ధారించారు. ఇతరత్రా లోటుపాట్లను, అక్రమాలను ఆడిట్ బృందాలు ఆధారాలతో బయటపెట్టాయి. వీటిపై అడిషనల్ డీఆర్‌డీవో నల్లబోతుల రవి, జిల్లా విజిలెన్స్ అధికారి రమణ, అంబుడ్స్‌మన్ నాగప్రకాష్ విచారణ నిర్వహించారు. విచారణ నివేదిక ఆధారంగా అక్రమార్కుల నుంచి నిధులను తిరిగి రాబట్టేందుకు నోటీసులు ఇవ్వనున్నట్లు అధికారులు చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, అడిషనల్ విజిలెన్స్ అధికారి అనూష, ఎస్ఆర్‌పీలు నాగరాజు, అనిల్, ఏపీవో విజయలక్ష్మి పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌విందులు

చుంచుపల్లి, మార్చి 22 : ప్రేమ, కరుణ, శాంతి, సహనం, ధాతృత్వం, క్రమశిక్షణ, సమానత్వం, సోదరభావం, ధార్మిక చింతనల ప్రతిరూపం పవిత్ర రంజాన్ అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సంకుబాపన అనుదీప్ అన్నారు. శనివారం చుంచుపల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్‌విందులు మత సామరస్యానికి ప్రతీకలు అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హైమద్, కట్ట వీరభద్రం, కలకోటి ఐలయ్య, మన్నె రమేష్, ముజ్జు, మత పెద్దలు ఖలీల్ మియా, షబ్బీర్, గోరె బాబూ, నసీరుద్దీన్, యాకూబ్, అస్గర్, హలీం మియా, సుభాని, యాకూబ్, ఫయాజ్‌లు పాల్గొన్నారు.

సైన్స్ డే ర్యాలీ

పాల్వంచ, మార్చి 22 : తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజీలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సైన్స్ డే నిర్వహించారు. మహిళా విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా యువ అధికారి భూక్యా ప్రవీణ్‌సింగ్, ప్రోగ్రామింగ్ ఆఫీసర్ భానుచందర్, ప్రజ్వాలా క్లబ్ ప్రెసిడెంట్ చింతమల్ల పాపయ్య, ప్రిన్సిపాల్ అనురాధ, సంగీత, సునీత పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd.. Kothagudem Branch Rep. by its Branch it is stated that **Smt.Jupaka Srikrishna Leela Kumari,** W/o Rayamallu, aged: 61 years; Occ: House wife; R/o H.No.1-2-45, Old Kothagudem, Kothagudem town and mandal, Bhadradri Kothagudem district, is creating mortgage against her property shown below as surety for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 7 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building with a plinth area of 800 Sq.feet in the house site of an extent of 280 sq.yards, in Sy.No.143 bearing H.No.1-2-45, Old Kothagudem, Kothagudem town and mandal, Bhadradri Kothagudem district bounded by: North : Road, South : Sathyamma House, East : Open Land of Rayamallu, West : Galli Road

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem
Dt :23.03.2025

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

PLOT FOR SALE

★విజయవాడ హైవే చౌటుప్పల్ దగ్గర RRRకు ఆనుకుని ఉన్న HMDA వెంచర్‌లో 167 గ॥ 22 లక్షలు మాత్రమే. ఫ్రీ రిజిస్ట్రేషన్. 9154102338.
NT-331068

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

121 కిలోల గంజాయి పట్టివేత

- ఇద్దరు అరెస్ట్
- ఏడుగురు పరార్

వివరాలు వెల్లడిస్తున్న పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్

బూర్గంపహాడ్, మార్చి 22: మండలంలోని వేలేరు సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద 121 కిలోల గంజాయితో వెళ్తున్న కారును పోలీసులు పట్టుకున్నారు. బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్ వెల్లడించిన వివరాలు.. శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో ఎస్సై రాజేష్, సిబ్బంది కలిసి వేలేరు సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఓ కారు నుంచి 121 కిలోల గంజాయి స్వాధీనపర్చుకున్నారు. సారపాకకు చెందిన కారు డ్రైవర్ వాంకుడోత్ సాయికుమార్‌ను, ఏపీలోని ఏఎస్సార్ జిల్లా కూనవరం మండలం పొలిపాక గ్రామస్తుడు పెడ ముత్యం వంశీని పట్టుకుని విచారించారు. ఈ గంజాయి పూర్వాపరాలను వారు బయటపెట్టారు.

ఇలా పట్టుబడ్డారు..

ఇదివరకే గంజాయి కేసులో నిందితులుగా ఉన్న ఎస్‌కె.మున్వర్, రమేష్, కత్వాల సురేష్, జగదీష్, స్వరూప్‌తో కలిసి గంజాయి వ్యాపారం చేయాలని సాయికుమార్, పెడ ముత్యం నిర్ణయించుకున్నారు. సాయికుమార్, షోలాపూర్‌లో ఉంటున్న తన బాబాయి వాంకుడోత్ సురేష్‌తో కలిసి భద్రాచలంలో కారు అద్దెకు తీసుకున్నారు. పొలిపాక నుంచి గంజాయిని స్థానిక ఇల్లెందు క్రాస్ రోడ్ వద్దకు తీసుకొచ్చి, మిగతా వారికి ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. అనుకున్నట్లుగానే 55 ప్యాకెట్లలో ఉన్న 121.140 కిలోల గంజాయిని కారులో పొలిపాక తీసుకొచ్చారు. అక్కడి నుంచి గంజాయిని గోదావరి దాటించారు. ఆ తర్వాత కారులో కుక్కునూరు మండలం వింజరం చేరుకున్నారు. వేరే వ్యక్తుల ద్వారా గోదావరి దాటించిన గంజాయిని వింజరంలో కారులో పెట్టుకుని సాయికుమార్, పొలిపాక గ్రామస్తుడు పెడ ముత్యం వంశీ కలిసి బయల్దేరారు. వేలేరు సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. ఈ గంజాయితో సంబంధమున్న మిగతా వారంతా పరారీలో ఉన్నారు. ఈ గంజాయి విలువ రూ.60.57 లక్షలు ఉంటుంది. పాల్వంచ సీఐ సతీష్, ఎస్సై రాజేష్, సీసీఎస్ ఎస్సైలు జలకం ప్రవీణ్‌కుమార్, రామారావు, ట్రైనీ ఎస్సై దేవ్‌సింగ్ పాల్గొన్నారు.

భగత్ సింగ్‌కు నివాళి

అశ్వారావుపేట: భగత్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న పీవైఎల్ నాయకులు

అశ్వారావుపేట, మార్చి 22: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతిని పీవైఎల్ నాయకులు శనివారం అశ్వారావుపేటలో నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోర్సా రామకృష్ణ, వాసం బుచ్చిరాజు, గోకినపల్లి ప్రభాకర్, కుంజా అర్జున్, కంగాల వెంకటేష్, గోగయ్య తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్, మార్చి 22: మండలంలోని లక్ష్మీపురం సెంటర్‌లో భగత్ సింగ్ వర్ధంతిని సీపీఎం నాయకులు శనివారం నిర్వహించారు. గుంటక కృష్ణ, బత్తుల వెంకటేశ్వర్లు, సాయి, శ్రీనివాస్, తన్నీరు లక్ష్మినారాయణ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, మార్చి 22: మండలంలోని సుందరయ్య నగర్‌లో భగత్‌సింగ్ వర్ధంతిని సీపీఎం నాయకులు నిర్వహించారు. అబ్దుల్ నభి, ఆలేటి కిరణ్, తాళ్ళూరి కృష్ణ, మన్నెం మోహన్‌రావు, కొడెం బోస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఆర్థికంగా ఎదగాలన్నదే లక్ష్యం

– ఐటీడీఏ పీవో రాహుల్

సెంట్రింగ్ యూనిట్ ప్రారంభిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, మార్చి 22: గిరిజన నిరుద్యోగ యువత స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చేయూత అందిస్తున్నదని చెప్పారు. ఐటీడీఏ సహకారంతో గిరిజన యువత భద్రాచలంలో నెలకొల్పిన 'శ్రీదుర్గాభవాని సెంట్రింగ్ యూనిట్'ను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన రూ.15లక్షల సబ్సిడీతో ఇలా స్వయం ఉపాధి మార్గం ఎంచుకోవడం, మరికొందరికి పని కల్పించడం అభినందనీయమని అన్నారు. నిరుద్యోగ యువత ఇలా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. నిర్వాహకుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్, ఏటీడీవో అశోక్‌కుమార్, జేడీఎం హరికృష్ణ, సెంట్రింగ్ యూనిట్ నిర్వాహకులు రాజు, వెంకటమ్మ, మహేశ్వరి, వెంకటమ్మ, నాగరాజు, అశోక్ పాల్గొన్నారు.

ఇల్లెందు 'బార్' అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ

ఇల్లెందు, మార్చి 22: ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ నెలకొంది. ఈ నెల 27న సీనియర్ న్యాయవాదులు ఎన్.చెన్నకేశవరావు, దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్ష పదవికి శనివారం బి.రవికుమార్ నాయక్, కాంపల్లి ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్ నామినేషన్లు వేశారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఇద్దరు, కోశాధికారి పదవికి ఇద్దరు నామినేషన్లు వేశారు. ఉపాధ్యక్షుడిగా ఖాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్.నవీన్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పట్టుమని పది బిందెలు రావాయె..

నాలుగు నెలలుగా 'భగీరథ' నీరందక బోడియా తండావాసుల సతమతం

అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టింపు కరువు

క్యూలో నిలబడి బిందెలు నింపుకుంటున్న గిరిజనులు

ఇల్లెందు రూరల్, మార్చి 22 : గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ నీరు రోజు విడిచి రోజు పుష్కలంగా వచ్చేది. తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటి అవసరాలకు పూర్తిగా ఆ నీటినే వినియోగించుకుంటూ సంబరపడ్డారు ఇల్లెందు మండలం బోడియాతండా గిరిజనులు. అయితే నాలుగు నెలల నుంచి తాగునీటికి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మిషన్ భగీరథ నిర్వహణ సరిగా లేకపోవడం.. తాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులకు విన్నవించినా పట్టించుకునే కరువయ్యారు. బోడియాతండాలో గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పది వేల లీటర్ల నీటి సామర్థ్యం గల మిషన్ భగీరథ ట్యాంకును ఏర్పాటు చేశారు. కాలాలతో సంబంధం లేకుండా నీరు పుష్కలంగా వచ్చేది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నాలుగు నెలలుగా నీటికి కటకట ఏర్పడింది. నీటి కోసం రోజూ బిందెలు పట్టుకొని ఎదురుచూడాల్సి వస్తున్నదని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ట్యాంకుకు సరిపడా నీరు ఎక్కకపోవడంతో వారానికి ఒకసారి.. కనీసం పది బిందెల నీరు కూడా రావడం లేదని వాపోతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళితే.. ట్యాంకు వాల్ చెడిపోయిందని చెబుతున్నారని తండావాసులు తెలిపారు. వేసవి కాలం కావడంతో నీటి అవసరం ఎక్కువగా ఉండడంతో ట్యాంకు కింద నిలబడి వచ్చే సన్నటి ధారతో బిందెలు నింపుకుంటున్నట్లు పలువురు మహిళలు తెలిపారు. అలాగే తండాలో వీధి లైట్లు కూడా సరిగా వెలగడం లేదని తండావాసులు చెబుతున్నారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని, వీధి లైట్లు పనిచేసేలా చూడాలని తండావాసులు సరోజ, బద్రి, లింగమ్మ, భూక్యా బద్రి, మంగీలాల్ కోరారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

మాట్లాడుతున్న గోపాల్‌రావు

కొత్తగూడెం అర్బన్, మార్చి 22 : కార్మిక వ్యతిరేకిగా మారుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అక్రమ అరెస్టులను ఖండించాలని టీయూసీఐ నాయకులు శనివారం డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్‌రావు, పెద్దబోయిన సతీష్ పాల్గొని మాట్లాడుతూ టీయూసీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, షేక్ యాకూబ్ షావలి, ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, గోపాలరావుసతీష్, బోళ్ల సీతారాములు, రాయల సిద్దు, బొల్లి రవి, కంచర్ల జమలయ్య, సారంగపాణి తదితరులను అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో రాజశేఖర్, కంచర్ల జ్యోతి, మరియా, చంద్రకళ, సంతు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

చంద్రుగొండ, మార్చి 22: బీఆర్ఎస్ పిలుపుతో 'చలో హైదరాబాద్'కు సిద్ధమవుతున్న ఆ పార్టీ మండల నాయకులను శనివారం ఏఎస్సై పాపయ్య ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. వీరిలో దారా బాబు (మండల అధ్యక్షుడు), నల్లమోతు వెంకటనారాయణ (గుంపెన సొసైటీ వైస్ చైర్మన్), మేడా మోహన్‌రావు ఉన్నారు.

రెండోరోజు ప్రశాంతంగా పది పరీక్షలు

కొత్తగూడెం గణేష్ టెంపుల్, మార్చి 22 : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రెండో రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయి. సెకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో వెంకటేశ్వరచారి తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 12,227 మందికి గాను 12,195 మంది విద్యార్థులు హాజరయ్యారు. సప్లిమెంటరీ విద్యార్థులు 13మందికి 9 మంది హాజరయ్యారు. డీఈవో, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ 7సెంటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 32 పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని చెప్పారు.

ఎల్ఎంఎస్ యాప్‌లో అన్ని వివరాలు నమోదు చేయాలి

రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ భవాని

రామవరం, మార్చి 23 : ఏఎన్ఎంలు ఎల్ఎంఎస్ యాప్‌లో అన్ని వివరాలు నమోదు చేయాలని యూపీహెచ్‌సీ వైద్యాధికారి భవాని అన్నారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఏఎన్ఎం ఎల్ఎంఎస్ యాప్‌ను ఫాలో కావడం వల్ల సెకండ్ ఫేస్, థర్డ్ ఫేస్‌లో ఉన్న హైరిస్కు ప్రోటోకాల్ యాడ్ అవుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు రాజేశ్వరి, కవిత, సుస్మిత, ఎంసీహెచ్ డీఈవో రవికిరణ్, పీహెచ్ఎం వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

పాల్వంచ రూరల్, మార్చి 22 : ద్విచక్రవాహనంపై వెళ్తున్న మహిళకు ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొనడంతో తీవ్రగాయాలైన ఘటన మండలంలోని తవిశెలగూడెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తవిశెలగూడెంకు చెందిన ముద్దసాని పుష్పలత తన ద్విచక్రవాహనంపై ఈ నెల 20వ తేదీన పాల్వంచకు బయలుదేరింది. తవిశెలగూడెం శివారులో అదే గ్రామానికి చెందిన శెలమల వేణు తన ద్విచక్ర వాహనంతో వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో పుష్పలత కుడికాలు విరిగింది. భుజానికి తీవ్రగాయాలయ్యాయి. ఆమె భద్రాచలం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. ఆమె సోదరుడు విజయకుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు వేణుపై శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్య కల్యాణం

భద్రాచలం, మార్చి 22: భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉత్సవ మూర్తులకు అర్చకులు శనివారం బేడా మండపంలో నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణ దాతలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

ముగిసిన సెక్యూరిటీ సిబ్బంది శిక్షణ

కొత్తగూడెం సింగరేణి, మార్చి 22 : వారంరోజులుగా జరుగుతున్న ఎస్అండ్‌పీసీ సెక్యూరిటీ సిబ్బంది 35వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేట్‌లోని ఎస్అండ్‌పీసీ సెంటర్‌లో నిర్వహించారు. ఎస్‌హోటు జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్ మాట్లాడుతూ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి అవగాహన అవసరమని అన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకలకు రండి

మంత్రి పొంగులేటికి, ఎమ్మెల్యే వెంకట్రావుకు ఆహ్వానం

భద్రాచలం, మార్చి 22: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 6, 7 తేదీల్లో జరిగే శ్రీరామ నవమి, పట్టాభిషేకం వేడుకలకు రావాలని కోరుతూ హైదరాబాద్ అసెంబ్లీ లాబీలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు, ఫైనాన్స్ స్పెషల్ సీఎస్ రామకృష్ణరావుకు ఆహ్వాన పత్రాన్ని భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి శనివారం అందజేశారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో వేద పండితులు పాల్గొన్నారు.

మణుగూరులో సింగరేణి డైరెక్టర్ పర్యటన

మణుగూరు టౌన్, మార్చి 22: సింగరేణి డైరెక్టర్(పా) కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం తొలిసారిగా మణుగూరు ఏరియాలో పర్యటించారు. జీఎం దుర్గం రాంచందర్‌తో కలిసి ఆయన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఎస్‌హోటు జీఎం శ్యాంసుందర్, ఏరియా ఇం.ఇనీర్ ఆర్.శ్రీనివాస్, ఏజెంట్ కొండాపురం వీరభద్రరావు, పీవోలు లక్ష్మీపతి గౌడ్, శ్రీనివాసచారి, డీజీఎంలు రమేష్, వెంకటరావు, అనురాధ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంతో లక్ష్య సాధన

అభినందనలు అందుకుంటున్న లేఖన

అశ్వారావుపేట, మార్చి 22: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయం సాధించేందుకు విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం కూడా అవసరమని స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె.హేమంత్ కుమార్ అన్నారు. అన్ని రంగాల్లో నైపుణ్యాలను సాధిస్తే లక్ష్యాలను సులభంగా అందుకోవచ్చని చెప్పారు. ఇటీవల ఖమ్మంలోని కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్-2025 పోటీలు జరిగాయి. ఇందులో, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థిని కె.లేఖన ప్రతిభ ప్రదర్శించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఆమెను ఆయన శనివారం కళాశాలలోని తన చాంబర్‌లో అభినందించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి, తోటి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. లేఖనకు శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.రాంప్రసాద్, డాక్టర్ టి.శ్రావణ్ కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు

అశ్వారావుపేట, మార్చి 22: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. పట్టణంలోని కట్టా రంగారావు వీధిలోగల పండ్ల వ్యాపారి అరవ శ్రీను శనివారం తన ఇంటిలో దీపారాధన చేశాడు. దేవుడి పటాలు ఉంచిన ప్లాస్టిక్ ట్రేకు దీపపు మంట అంటుకుంది. పక్కనున్న విద్యుత్ వైర్లు కూడా కాలడంతో షార్ట్ సర్క్యూట్ అయింది. మంటలు వ్యాపించడంతో ఇంట్లోని విలువైన సామగ్రి కాలిపోయింది.

సామాన్యులకు ఉచితంగా ఇసుక ఇవ్వాలి

అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

భద్రాచలం, మార్చి 22: సామాన్య ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇవ్వాలని, ఇసుక అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్‌కుమార్, కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్‌రావు, నాయకులు కోటగిరి ప్రమోద్‌కుమార్, కొల్లం జయప్రేమ్‌కుమార్, అంబటికర్ర కృష్ణ, అయినాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

– భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్

మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ శివ నాయక్

బూర్గంపహాడ్, మార్చి 22: చట్టాలపై విద్యార్థులందరికీ అవగాహన అవసరమని భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ అన్నారు. మండలంలోని అంజనాపురం ఎంపీపీఎస్‌లో శనివారం న్యాయ అవగాహన సదస్సును, వైద్య శిబిరాన్ని మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏర్పాటు చేసింది. సదస్సు మెజిస్ట్రేట్ శివ నాయక్ మాట్లాడుతూ.. చట్టాలపై విద్యార్థి దశ నుంచే అవగాహన ఉండడం అవసరమని అన్నారు. విద్యార్థులను డాక్టర్ లక్ష్మీసాహితి పరీక్షించారు. అనారోగ్య సమస్యలున్న వారికి మందులను మెజిస్ట్రేట్ శివ నాయక్ ద్వారా అందించారు. అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ చైతన్య, భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు ముత్యాల కిషోర్, ప